గజ్వేల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ చిన్న చిన్న కార్యకర్తలకు, యూత్‌కు, దిక్కు ఎవరు ఆలోచనలో తర్జనభర్జన ?

తూప్రాన్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల సమన్వయ లోపం.

బిఆర్ఎస్ పార్టీలో ఎవరికి వారు యమునా తీరం

మెదక్ తూప్రాన్, అక్టోబర్ 27 వాయిస్ టుడే ప్రతినిధి:- మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్ నేతల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా మారింది. గ్రూపు రాజకీయాలు ఆ పార్టీ క్యాడర్‌ను యువతను కలవర పెడుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికి పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను పార్టీ పెద్దలు పలకరించక పోవడం, ఎన్నికల భాగస్వామ్యం చెయ్యడంలో విఫలం అవుతున్నారమే ?

ఆలోచనలో యూత్ క్యాడర్, పార్టీ నాయకులు.

ఆధిపత్య పోరు, అంతర్గత కుమ్ములాటలు, వర్గ విభేదాలు ఆ పార్టీలో యువతను అతలాకుతలం చేస్తున్నాయి. ఇటువంటి పీక్ టైం లో కలిసికట్టుగా పని చేయాల్సిన అధికార పార్టీ నాయకుల్లో సమన్వయ లోపం కారణంగా పార్టీ క్యాడర్ రెండు వర్గాలుగా సీనియర్లు మరియు యువత రెండు వర్గాలుగా చీలిపోయింది. పార్టీలో ఆధిపత్య పోరులో సామాన్య కార్యకర్తలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పార్టీ శ్రేణుల్లో వినబడుతోంది. ఏ కార్యక్రమం చేపట్టినా ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా కార్యక్రమాలు జరుపుకోవడం చర్చకు దారి తీస్తోంది.

ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం యూత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్య కార్యకర్తలకు యువతకు విలువలు లేవని, కొందరు నాయకులు పార్టీకి నష్టం చేస్తున్నారని, వెంటనే అధిష్టానము గుర్తించాలి అని, మున్సిపల్ నాయకులు కొందరు స్వార్థ రాజకీయాలు చేస్తూ గ్రూప్ రాజకీయాలు చేస్తూ మున్సిపల్ లో బిఆర్ఎస్ పార్టీకి నష్టం కలగ చేస్తున్నారని గ్రూపు రాజకీయాలు మానుకొని కష్ట పడ్డ కార్యకర్తలను గుర్తించి సమన్వయం చేయాలనీ తూప్రాన్ మున్సిపల్ బిఆర్ఎస్ యువత కోరుతున్నారు. ముఖ్యంగా యువతకు పార్టీ ఎలక్షన్ బాధ్యతలు అప్పగించాలని సీనియర్ లతో కలిపి సమన్వయం చేయాలనీ డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమం లో పలువురు యూత్ నాయకులు, మరి కొందరు నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల వేళ పొలిటికల్ టూరిస్టులు వస్తుంటారు పోతుంటారు..

కామారెడ్డి ప్రజలు వారిని నమ్మే పరిస్థితిలో లేరు..

మళ్ళీ ఉప ఎన్నిక తెచ్చుకోవాల్సిన అవసరం కామారెడ్డి ప్రజలకు లేదు...

కామారెడ్డి లో కాషాయ జండా ఎగరవేస్తాం...

బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి...

కామారెడ్డి బ్యూరో అక్టోబర్27 (వాయిస్ టుడేబీ): కామారెడ్డి పట్టణం 2వ వార్డు పరిధిలోని అడ్లుర్ గ్రామానికి చెందిన 108 మంది బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి చేతుల మీదుగా కాషాయ కండువా కప్పుకొని బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డికి పొలిటికల్ టూరిస్టులు ఆయారాం గాయారాం వాళ్ళు వస్తుంటారు పోతుంటారు కానీ కామారెడ్డి ప్రజలు వారిని నమ్మే పరిస్థితిలో లేరనీ అన్నారు. ఓటు హక్కు వినియోగం విషయంలో ప్రతి ఒక్కరూ స్పష్టమైన నిర్ణయానికి వచ్చారనీ అన్నారు. మళ్ళీ ఉప ఎన్నిక తెచ్చుకోవాల్సిన అవసరం కామారెడ్డి ప్రజలకు లేదనీ అన్నారు. కామారెడ్డిలో కాషాయ జండా ఎగరవెస్తామని ధీమా వ్యక్తం చేశారు.

'కమ్మ'లు అంటే అంత లోకువనా..?

కాంగ్రెస్ టికెట్ల కేటాయింపుపై రేణుకా చౌదరి సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : కాంగ్రెస్ టికెట్ల కేటాయింపుపై కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి సంచలన వ్యాఖ్యలు చేశారు. టికెట్ల కేటాయింపుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతోన్న కమ్మ నాయకులకు తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. కమ్మ లీడర్లు అంటే అంత లోకువనా..? వారిని అంత తక్కువ అంచనా వేస్తున్నారా..? అని ప్రశ్నించారు. అంటే ఏదో పిల్లికి భిక్షం పెట్టినట్లు నాలుగు బిస్కెట్లు ఏసేస్తే కమ్మ నాయకులు ఊరుకుంటారా..? మీకు సీట్లు, ఆర్థికంగా కూడా చూసుకుంటామని ఇతర పార్టీలు ఆహ్వానిస్తున్నాయి. ఆ పని ఎందుకు కాంగ్రెస్ చేయలేకపోతుందని రేణుకా చౌదరి ప్రశ్నించారు.

పార్టీ టికెట్ల కేటాయింపుల్లో సామాజిక న్యాయం జరగలేదని, బయట నుంచి వచ్చిన వారికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని రేణుకా చౌదరి ఆరోపించారు. మొదటి జాబితాపై ఆమె అసంతృప్తితో ఉన్నారు. డబ్బున్న వాళ్లకు కాదు, దమ్మున్నవారికి టికెట్లు ఇవ్వాలన్నారు రేణుకా చౌదరి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కమ్మలకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని.. కమ్మ కులాన్ని కూడా గుర్తించాలని డిమాండ్ చేశారు.

ఆంధ్ర, తెలంగాణ రాజకీయ పరిణామాల కారణంగా కమ్మ కులస్తులు ఆగ్రహంగా ఉన్నారన్నారు. కమ్మ కులస్తుల మనోభావాల్ని పరిగణలో తీసుకోవాలని హైకమాండ్‌ను కోరినట్లు రేణుకా చౌదరి తెలిపారు. అయితే ఎన్నికల డేట్ దగ్గరికి వచ్చే కొద్దీ కాంగ్రెస్‌ని వీడుతున్న వారి సంఖ్య పెరుగుతుండటం.. ఈ నేపథ్యంలోనే రేణుక చౌదరి పార్టీపై అసంతృప్తి వ్యక్తం చేయటం చర్చనీయాంశం అవుతుంది.

ఎన్నికలు సజావుగా నిర్వహించేల అదికారులు పని చెయాలి

- జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 27 (వాయిస్ టుడే): జిల్లాలో శాసనసభ ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు ఏర్పాటు చేసిన బృందాలన్నీ పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్నికల విధులు, బాధ్యతలపై నోడల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ తో కలిసి మాట్లాడుతూ ఎన్నికలలో ప్రధానమైన టీమ్ లలో మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, వ్యయ నిర్వహణ కమిటీల పాత్ర ప్రధానమైనవని , ఈ రెండు కమిటీలు చక్కటి సమన్వయంతో పనిచేస్తే ఎలాంటి ఒత్తిడులు లేకుండా మిగతా ఎన్నికల ప్రక్రియ సజావుగా బీచేయవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, సి-విజిల్ యాప్, సువిధ, ఏం.సి.సి., వ్యయ నిర్వహణ కమిటీ, ఏం.సి.ఏం.సి. కమిటీల పనితీరును తెలుసుకుంటూ దిశా నిర్దేశం చేశారు. శనివారం , , సోమవారం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనీల ద్వారా శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమీషన్ కు రోజు వారి సమర్పించే నివేదికలతో పాటు వారు కోరిన విధంగా నివేదికలు ఎప్పటికప్పుడు ఇచ్చుటకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు కిషన్, సిమ్హారావు, సురేందర్ కుమార్, రాజు, బావయ్య, శ్రీనివాస్, శాంతికుమార్, ప్రవీణ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ. మసూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



కూలీ గెటప్‌లో నితిన్..

'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'

టాలీవుడ్ హీరో నితిన్ నటిస్తున్న తాజా చిత్రం ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్. నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా ఫేమ్ వక్కంతం వంశీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ మూవీలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోండగా.. సీనియర్ హీరో రాజశేఖర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇక షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను అందించారు మేకర్స్. ఈ సినిమా టీజర్‌ను ఈ నెల 30న విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియాలో రాసుకోచ్చారు. దీనితో పాటు నితిన్ కు సంబంధించి కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఇక ఈ పోస్టర్ చూస్తే.. తమ్ముడు సినిమాలోని వయ్యారి భామ సాంగ్‌లో పవన్ కళ్యాణ్ కూలీ గెటప్ ఆధారంగా చేసుకుని డిజైన్ చేసినట్లు ఉంది. ఎందుకంటే ఇందులో పవన్ లా.. నితిన్ కూలీ గెటప్‌లో చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు. ఇక ఈ సినిమా డిసెంబరు 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రాన్ని నితిన్ హెూం బ్యానర్ శ్రేష్ఠ్ మూవీస్‌పై సుధాకర్ రెడ్డి నిర్మిస్తున్నారు. హరీష్ జయరాజ్ సంగీతమందిస్తున్నారు.

వరంగల్ తూర్పులో కాషాయ జెండా ఎగరడం ఖాయం..

బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు

వరంగల్ (వాయిస్ టుడే): భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు సాయంత్రం అండర్ బ్రిడ్జ్ వద్ద గల రాజశ్రీ గార్డెన్స్ లో బిజెపి నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు తరలివచ్చి ప్రదీప్ రావు కి తమ మద్దతు తెలియజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని డివిజన్లనుండి సుమారు 700 వరకు బిజెపిలో చేరారు. వారికి కాషాయ కండువా కప్పి, ప్రదీప్ రావు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు, వరంగల్ మాజీ మేయర్ డాక్టర్ తక్కెళ్లపెల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ కోసం పనిచేసే ప్రతీ కార్యకర్త వరంగల్ తూర్పు నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు ని గెలిపించడానికి సమిష్టిగా కృషిచేయాలన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు దీటుగా నిలబడి వారిని ఎదుర్కొని ఎన్నికల్లో గెలిచే సత్తా ప్రదీప్ రావు కి ఉందన్నారు. ప్రజలు కూడా బిజెపి వైపు, నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యారని పేర్కొన్నారు. తెలంగాణలో బిజెపి గాలి వీస్తున్నదని, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పట్ల ప్రజలు విసుగుచెందారని అన్నారు. ప్రదీప్ రావు నాయకత్వం మీద ప్రజలకు ఎంతో నమ్మకముందని, ఈ సారి ఎన్నికల్లో గెలిచి తూర్పునియోజక వర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇన్ని

సంవత్సరాలుగా తూర్పు నియోజకవర్గంలో, రాష్ట్రంలో అధికారంలో ఉండి కూడా అధికార, కాంగ్రెస్ పార్టీలు మన నియోజకవర్గానికి చేసిందేమిలేదని విమర్శించారు. అనంతరం ప్రదీప్ రావు మాట్లాడుతూ... తాను అన్ని కులాలు, మతాలతో మంచి సబంధాలు కలిగివున్నాయని, వారంతా నాకు మద్దతుగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపిని నియోజక వర్గంలో, రాష్ట్రంలో అధికారంలోకి తెచ్చుకొని అభివృద్ధి చేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నానన్నారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చాల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, బూత్ కమిటీ సబ్యులు, ప్రజలంతా కలిసి సహకరిస్తే తూర్పులో బిజెపి జెండా ఎగురవేయటం పెద్ద సమస్యేమీ కాదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు పొన్ను రాధాకృష్ణన్ వరంగల్ జిల్లా ఇన్చార్జ్ కోటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాజీ మేయర్ డాక్టర్ టి రాజేశ్వరరావు మాజీ శాసనసభ్యులు వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ మాజీ శాసనసభ్యులు శ్రీరాములు ఈ రాష్ట్ర నాయకులు నరహరి వేణుగోపాల్ రెడ్డి సీనియర్ నాయకులు రాజయ్య యాదవ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ సీనియర్ నాయకులు వంగాల సమిరెడ్డి అశోక్ రెడ్డి, వన్నాల వెంకటరమణ, గంటా రవి, సముద్రాల పరమేష్ ,కొల్లూరి యోగానంద్, తూర్పు నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ జిల్లా పదాధికారులు డివిజన్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇన్చార్జులు బూతు అధ్యక్షులు మోర్చాల అధ్యక్షా కార్యవర్గం సోషల్ మీడియా కన్వీనర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు....

35 ఏళ్ల తర్వాత.. సెన్సేషనల్ కాంబో స్టార్ట్

సినీ అభిమానులకు ఇది నిజంగా సూపర్ వార్త. ఎన్నాళ్ల నుంచో సౌత్ ఇండియా మొత్తం ఎదురు చూస్తున్న అద్భుతమైన కాంబినేషన్ ఎట్టకేలకు ముందుకు వచ్చింది. 1987లో నాయకన్ (నాయకుడు) సినిమా ద్వారా దేశ వ్యాప్తంగా సెన్సేషన్ క్రియేట్ చేసిన కమల్‌హసన్, మణిరత్నం జంట మళ్లీ 35 సంవత్సరాల తర్వాత కలిసి సినిమా చేయనున్నారు. కమల్‌హసన్ #KH234గా వస్తున్న ఈ సినిమా ఈ రోజు (శుక్రవారం) అధికారికంగా ప్రకటించి ప్రోమో విడుదల చేశారు.

రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, రెడ్ జెయింట్ మూవీస్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై కమల్ హాసన్, మణిరత్నం, ఆర్.మహేంద్రన్ , శివ అనంత్ సంయిక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి అస్కార్ గ్రహీత AR రెహమాన్ సంగీతం అందించనుండగా శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా వ్యవహరించనున్నారు. విక్రమ్ సినిమాకు యాక్షన్ కొరియోగ్రఫీ చేసిన అన్బరీవ్, మణిరత్నంతో కన్నతిల్ ముత్తమిట్టల్(అమృత), అయుత ఎళుతు (యువ) చిత్రాలకు పనిచేసిన సినిమాటోగ్రాఫర్ రవి కె చంద్రన్ ఈ చిత్రానికి పని చేయనున్నారు.